APTEL/2009/29308

స్నేహిత ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

శనివారం 5-07- 2025

సంపుటి : 16 | సంచిక : 221 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 4 | వెల : రూ. 4

epaper.expresstelugudaily.com

# నిండైన తెలుగుదనానికి ప్రతిరూపం రోశయ్య

## లక్డీకాపూల్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించిన ఖర్గే, రేవంత్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** నిండైన తెలుగుతనానికి ప్రతిరూపం దివంగత రోశయ్య అని వక్తలు పేర్కొన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకుండా సర్దుబాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ స్వర్గీయ రోశయ్య 92వ జయంతి సందర్భంగా శుక్రవారం లక్డీకాపూల్ చౌరస్తాలో ఆయన విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఆవిష్కరించారు. అనంతరం రవీంద్రభారతిలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ స్వర్గీయ రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయవున్నారు. ఇది గొప్ప రాజకీయ నేతలకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు



# మోడీ, అమిత్ షా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిండ్రు

## తెలంగాణలో వచ్చినట్లే కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకొస్తది

### సామాజిక న్యాయ సవురభేరి సభలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే

### రైతు రాజ్యం ఏర్పాటు చేసినం...దీనిపై పార్లమెంట్, అసెంబ్లీలో చర్చకు సిద్ధం

### పేదలెప్పుడూ, గొర్రెలు, బర్రెలు కాస్తూనే బతకాలా?

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రధాని మోడీ, అమిత్ షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమర భేరి సభలో ఖర్గే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారని విపుర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని ఆపరేషన్ సిందూర్‌కు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోడీ ఎందుకు మధ్యలోనే యుద్ధాన్ని ఆపేశారని ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రధాని నోరు విప్పరు...గతంలో అమెరికా బెదిరించినా ఇందిరాగాంధీ భయపడలేదు. దేశం కోసం ఇందిర, రాజీవ్ ప్రాణాలు అర్పించారు. బీజేపీ,ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా ప్రాణాలు అర్పించారా అని ప్రశ్నించారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం ఇస్తామని ఇందిరా గాంధీ ప్రకటించి అదే పని చేసి చూపించారన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ హయాంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందనీ, ఇప్పటి వరకు 42 దేశాలు తిరిగిన ప్రధాని మోడీ మణిపూర్ రాష్ట్రానికి మాత్రం వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని ప్రకటించిన మోడీ ప్రభుత్వం చివరికి ఏమీ చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయకుండా మిమ్మల్ని ఎవరు ఆపారంటూ మోడీని సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ కుట్ర పన్నిందనీ, అందుకే సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని చెబుతుందన్నారు. కాంగ్రెస్



హయాంలోనే తెలంగాణలో 50కి పైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారో చెప్పాలని ఈ సందర్భంగా ఖర్గే మోడీని ప్రశ్నించారు.

**వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు సాధించి మళ్లీ అధికారంలోకొస్తాం : సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూణ్నాళ్ల ముచ్చటే అన్నారనీ, ఆ అపోహలను పటాపంచలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో 100 సీట్లు సాధించి రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమర భేరి సభలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామనీ, ప్రతీ గుండెను తడుతూ ప్రజా పాలన సాగిస్తున్నావున్నారు. ఎల్బీ స్టేడియంలోనే ఇందిరమ్మ ప్రజా పాలనకు నాంది పలికామన్నీ, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు సాధిస్తామనీ, దానికి ఒక్కటి తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని బీఆర్ఎస్ నేతలు చేసిన విపుర్శలను తిప్పికొడుతూ పార్టీ నేతలంతా ఐకవుత్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే జనగణనతో పాటు కులగణన ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటావున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన 18 నెలల్లోనే దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామనీ, కష్టాలు, ఒడిదుడుకులు వచ్చినా అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసాలో ప్రభుత్వం విఫలవవుతుందని కొందరు ఎదురు చూశారనీ, కానీ, వారి ఆశ నెరవేరలేదన్నారు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో పార్లమెంట్, అసెంబ్లీలో ఎక్కడైనా చర్చకు సిద్ధమే. ప్రధాని మోడీ వస్తారా లేక కేసీఆర్, కిషన్ రెడ్డి ఇలా ఎవరొచ్చినా సరేనని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మోపుతూనే బతకాలా ? మేం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 60 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. లెక్క కావాలంటే చెప్పండి, అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్క వేయిస్తా.



# ఆయనే మా సీఎం అభ్యర్థి

### సినీ హీరో విజయే మా సీఎం అభ్యర్థి

### ప్రకటించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే)

**చెన్నై, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు 2026లో జరగనున్న నేపథ్యంలో తమిళగ వెట్రి కళగం (టీవీకే) తమ పార్టీ సీఎం అభ్యర్థిగా వ్యవస్థాపకుడు, సినీనటుడు విజయ్‌ను ప్రకటించింది. శుక్రవారం చెన్నైలో జరిగిన పార్టీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. వచ్చే నెలలో భారీ ఎత్తున రాష్ట్ర మహాసభలు నిర్వహించాలని కూడా పార్టీ ప్రతిపాదించింది. తమ పార్టీ సిద్ధాంతాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు గ్రామాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. తమిళనాడు ఎన్నికల్లో వేర్పాటు వాదులతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోందని మండిపడిన ఆయన.. విషపూరిత రాజకీయాలు తమిళనాడులో చెల్లవన్నారు. బీజేపీతో చేతులు కలపడానికి తమ పార్టీ ఏమీ డీఎంకే, అన్నాడీఎంకే కాదన్నారు. ఆ రెండిటితో తమకు పొత్తులు ఉండబోవని స్పష్టం చేసిన విజయ్.. ఆ రెండు పార్టీలను తమకు సైద్ధాంతిక శత్రువులుగా పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆంగ్ల భాషపై చేసిన వ్యాఖ్యలు దురుద్దేశపూరితమైనవని పేర్కొంది. ఆయన వ్యాఖ్యలు తమిళనాడు ద్విభాషా విధానంపై ప్రత్యక్ష దాడి అని అభివర్ణించింది. తమిళనాడుపై హిందీ, సంస్కృత భాషల్ని రుద్దడాన్ని తమ పార్టీ ఎప్పటికీ అంగీకరించబోదని పునరుద్ఘాటించారు.

# హనుమంతుడి స్ఫూర్తిగా 'ఆపరేషన్ సిందూర్'

### అల్లూరి జయంతి సభలో ప్రసంగించిన రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

### చాలామంది సమరయోధులకు చరిత్రలో సరైన స్థానం దక్కలేదు: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** హనుమాన్ స్ఫూర్తిగానే ఆపరేషన్ సిందూర్ కొనసాగిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్ ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశాం తప్ప.. పౌరులను కాదని చెప్పారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా హైదరాబాద్లోని శిల్పకళావేదికలో క్షత్రియ సేవా సమితి, భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు అనేక పోరాటాలు చేశారని అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారితో ఆయన పోరాడారని గుర్తుచేశారు. 'భారత్ కోసం అల్లూరి సీతారామరాజు లాంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ ఇచ్చింది. అడవి నుంచి విప్లవం పుట్టించి బ్రిటిష్ వారిని గజగజలాడించిన వ్యక్తి అల్లూరి. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో ఆధునిక ఆయుధాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి ఆయన. బానిసత్వంతో కాదు ఆత్మాభిమానంతో బతకాలనేది ఆయన నుంచి మనం నేర్చుకోవాలి. అడవి బిడ్డల కోసం అల్లూరి వీరోచిత పోరాటం చేశారు. ఆయన పుట్టిన గ్రామాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నాం' అని కేంద్ర మంత్రి అన్నారు.

# బీజేపీకి మహిళా అధ్యక్షురాలు?

## రేసులో దక్షిణాది నేతలు.. నిర్మలా సీతారామన్, పురందేశ్వరి, వానతీ శ్రీనివాసన్




**ఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పార్టీ సంస్థాగత ఎన్నికలను బీజేపీ వేగంగా కొనసాగిస్తోంది. జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో అధ్యక్ష నియామకాలు పూర్తి కావాలి. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులు ఖరారయ్యారు. ఈ నేపథ్యంలోనే ఈసారి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ కథనాలు వెలువడుతున్నాయి. దీనితో పాటు జాతీయ అధ్యక్ష పదవి రేసులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ భాజపా ఎంపీ పురందేశ్వరి, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్ లున్నట్టు కూడా ఆ కథనాలు తెలుపుతున్నాయి. పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేందుకు అధిష్ఠానం చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీనితో ఈ సారి ఖాయంగా మహిళా అధ్యక్షురాలు రానున్నారని భావించాలి.

# నిలకడగానే కేసీఆర్ ఆరోగ్యం

### అధిక షుగర్, తక్కువ సోడియం స్థాయిలు ఉన్నట్టు నిర్ధారణ

### తమ పర్యవేక్షణలో ఉండాలన్న ఆసుపత్రి వైద్యులు

### కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద ఆసుపత్రిలో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆసుపత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. ప్రాథమిక పరీక్షల్లో కేసీఆర్ రక్తంలో చక్కెర (షుగర్) స్థాయిలు అధికంగా, సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు తేలిందని ఆ బులెటిన్‌లో పేర్కొన్నారు. చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి వచ్చే వరకు కేసీఆర్ వైద్యుల పర్యవేక్షణలో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతారని డాక్టర్ ఎంవీ రావు చెప్పినట్టు ఆ బులెటిన్ తెలిపింది.

కేసీఆర్ ఆరోగ్యం విషయంపై కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని.. ఆయన ఆరోగ్య సూచికలన్నీ (వైటల్స్) సాధారణంగానే ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని చెప్పారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్న శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**తండ్రిని పరామర్శించిన కవిత..**

కొంతకాలంగా తండ్రితో దూరంగా ఉంటున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, ఎమ్మెల్సీ కవిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను శుక్రవారంనాడు పరామర్శించారు. బాపు ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఆమె చెప్పారు.

# ఎప్పటికైనా నేను సీఎం అయిత

### కొత్త పార్టీ పెట్టేది లేదు?.. బీఆర్ఎస్ నాదే

### ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాజకీయాల్లో తన అంతిమ లక్ష్యం ముఖ్యమంత్రి కావడమేనని, పదేళ్లు పట్టినా, ఇరవై ఏళ్లు పట్టినా ఆ ఆశయాన్ని నెరవేర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు కీలక విషయాలు వెల్లడించారు. తాను కొత్త పార్టీ పెట్టబోనని, బీఆర్ఎస్ తన పార్టీ అని స్పష్టం చేస్తూనే, పార్టీ అంతర్గత వ్యవహారాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆసక్తిని కూడా ఆమె కనబరిచారు. పార్టీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై కవిత తీవ్రంగా స్పందించారు. తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కొందరు దయ్యాలు చేరాయని, వారిని పార్టీ నుంచి పరివేస్తేనే బీఆర్ఎస్‌కు మనుగడ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. కొందరి వల్లే పార్టీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీగా తన ఓటమికి సొంత పార్టీ ఎమ్మెల్యేల సహకార లోపమే కారణమని కవిత ఆరోపించారు.



స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక | Follow: expresstelugudaily | శనివారం। హైదరాబాద్ 5.07.2025 epaper.expresstelugudaily.com

## నమ్మకమే ఆత్మ విశ్వాసం

ఆత్మవిశ్వాసం మార్కెట్లో
కొంటే దొరికేది కాదు
నీకు ఎవరు లేరని బాధ
పడకుజి
నీ మనసే నీకు తోడు

ఇతరులతో పోల్చుకోకు
ఆత్మన్యూనతకు గురిగాకు
లేని వాటి గురించి
ఆలోచించవద్దు

పిరికితనం మనిషిని
నిర్వీర్యం చేస్తుంది
ఆత్మవిశ్వాసం
మానవుడిని
విజయం పదం వైపు
నడిపిస్తుంది

ఆలోచనపై అదుపు
ఆరోగ్యంపై శ్రద్ధ
మనిషి చేతుల్లోనే
ఉంటుంది

మనిషి తనపై తనకు
నమ్మకం ఉండడమే
ఆత్మవిశ్వాసానికి
పునాది

లక్ష్యసాధనలో
నమ్మిన సిద్ధాంతానికి
కట్టుబడి జీవితాన్ని
గడపాలి

జీవన పయనంలో
ఎదురయ్యే సవాళ్లను
అధిగమించడానికి
ఆత్మవిశ్వాసమే
ఆయుధం కావాలి

ఆత్మన్యూనతను
విడనాడాలి
సాహసమే ఊపిరిగా
ముందుకు సాగాలి

ఆత్మవిశ్వాసంతో ఉండడం
అంటే మీరు కాని వ్యక్తిలా
నటించడం కాదు
ఆత్మవిశ్వాసం అంటే
మీలామీరు సౌకర్యవంతంగా
ఉండగలగడం
సవాళ్లను అధిగమించి
విజయం సాధించ గలమనే
మీ పై మీరు నమ్మకాన్ని
కలిగి ఉండాలి

విశ్వాసమే శ్వాసగా
నమ్మకమే ఊపిరిగా
ఆత్మవిశ్వాసానికి
స్ఫూర్తి శిఖరమై నిలువాలి
ధైర్య సాహసాలతో
సమాజానికి
దారి దీపం కావాలి



నేదునూరి కనకయ్య
ఇండిపెండెంట్,
జర్నలిస్టు కాలమిస్ట్
హైదరాబాద్,
9440245771

# యూరియ కొరతగా ఉందనే పుకార్లను రైతులెవ్వరు నమ్మవద్దు

- మండల వ్యవసాయ అధికారి టి.రాజు
- కృత్రిమ యూరియా కొరతగా ఉందనీ దుష్ప్రచారాం సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఎస్ఐ సునీల్ కుమార్





**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల రైతాంగానికి సరిపడా యూరియా నిల్వలు ఆయా ప్రాంతాలలోని పిఏసిఎస్ అలాగే ప్రైవేట్ డీలర్స్ గోదాంలో అందుబాటులో ఉన్నాయని. రైతులెవ్వరు యూరియా కొరతగా ఉందనే దుష్ప్రచారాన్ని నమ్మ వద్దని కోటగిరి మండల అగ్రికల్చర్ అధికారి టి.రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఎస్ఐ సునీల్ కుమార్ తో కలిసి మండలం లోనీ కోటగిరి,కొత్తపల్లి పిఏసిఎస్ అలా గే ప్రైవేట్ షాపుల గోదాము లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం కోటగిరి మండలంలో పిఏసిఎస్ సొసైటీ అలాగే ప్రైవేట్ షాప్ ల వద్ద మొత్తానికి 95.50 మెట్రిక్ టన్నుల యూరియ అందుబాటులో ఉందన్నారు.రైతులను యూరియ కొరత పుకార్లను నమ్మవద్దని రైతులు పంట పెరుగుదల ప్రకారం దశల వారిగ యూరియ కొనగోలు చేయాలని సూచించారు.ఎవరు కూడ క్రుత్రిమ యూరియా కొరతగా ఉందనీ దుష్ప్రచారాలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్
- రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ



**చౌడపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడపూర్ మండల కేంద్రంలోని మందిపాల్ గ్రామంలో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదికారి మాట్లాడుతూ 31 డిసెంబర్ 2024 వరకు భూ పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవలెను అని అన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను ఆధార్ కార్డు సంఖ్యకి అనుసంధానం చేస్తూ రైతుకు ఐడిని కేటాయించడం జరుగుతుందని,కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీని అనుసంధానం చేయడం జరుగుతుందని పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడుదల లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని కావున రైతులందరూ రైతు విశిష్ట సంఖ్యను పొందుటకు తప్పకుండా ఫార్మార్ రిజిస్ట్రీ చేసుకోవాలి అని అన్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడానికి భూ పట్టాదార్ పాస్ బుక్,ఆధార్ కార్డు సంఖ్య,ఆధార్ కార్డుకు అనుసంధానం (లింక్) ఉన్న మొబైల్ వెంట తీసుకు రావలెను అని అన్నారు. రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జులై 9 సమ్మె



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 9న సమ్మెకు లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వేంకటేశ్వర్లు -మాస్ లైన్ జిల్లా నాయకులు వేల్పుల ఆర్లప్ప నందికొట్కూరు పట్టణంలో సమ్మెకు సిద్ధమైనట్లు శుక్రవారం నందికొట్కూర్ పట్టణంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుగుణాకర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వేంకటేశ్వర్లు-మాస్ లైన్ జిల్లా నాయకులు వేల్పుల ఆర్లప్ప మాట్లాడుతూ..జులై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సమ్మెలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వం బ్యాంకింగ్ రంగాన్ని విలీనం చేయడం ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తుందని దీనిని కార్మిక సంఘాల పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని ప్రైవేటీకరణ జపంతోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని 10 గంటల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తే తెలుగుదేశం క్యాబినెట్లో ఆమోదించి 10 గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఆమోదం చేయడం సిగ్గుచేటు అన్నారు కార్మికుల పోరాటం చేసి ఎనిమిది గంటల సాధించుకున్న పనిని రద్దు చేసే నైతికకు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు ప్రభుత్వ రంగ పనిచేస్తున్న స్కీం వర్కర్లు అంగన్వాడి.మున్సిపల్ వర్కర్స్ ఆశ మధ్యాహ్నం భోజనం..తదితర %శీ%గాల ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు కనీస పెన్షన్ 15000 రూపాయలు ఇవ్వాలన్నారు కనీస వేతనం 41 వేల రూపాయలు ఇవ్వాలని కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగాతీసుకువచ్చిందని వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఆటో రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వాటి ద్వారా సంక్షేమ పథకాలు అందించాలన్నారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కూలీలకు 600 రోజువారి కూలీ 200 రోజులు పని దినాలు కల్పించాలని రైతు కార్మికులకు 50 సంవత్సరాలకే 10.000 పదివేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకై కార్మికులు కర్షకులు9 తేదీ జరగబోయే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు ఎస్.బీబీ,లక్ష్మీదేవి,ముర్తు జాబి, కార్మిక సంఘం నాయకులు కె.రమేష్, కాటేపోవు సోమన్న,టీ.నరసింహుడు, రైతు సంఘం నాయకులు చెరుకుచెర్ల గాబ్రియల్,వేల్పుల ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

- వివేకానంద యూత్ అధ్యక్షులు సీతాలే మోహన్
- దొడ్డి కొమరయ్య వర్ధంతి జయంతి అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం
- జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు వీరుగొండ



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రజలను పోరాట యోధులుగా తయారు చేసిన గొప్ప దిశాలి,సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని పొతంగల్ మండల స్వామి వివేకా నంద యూత్ అధ్యక్షులు సితాలే మోహన్ పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం అని కురుమ సంఘం నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు వీరుగొండ పేర్కొ న్నారు.శు క్రవారం పోతంగల్ మండల కేంద్రంలో కురుమ సంఘ ప్రతినిధులు పోతంగల్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా వారు కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..జల్,జమీన్,జంగల్ అనే నినాదంతో ప్రజలలో పోరాట స్ఫూర్తిని నింపిన మహనీ యులు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు.నిజాం పాలకు లకు వ్యతిరేకంగా పోరాడిన ధీరశాలి అని.ఈ సాయుధ పో రాటంలో ఆయన ఒక భగత్ సింగ్ ల,ఒక శివాజీల పోరాట స్ఫూర్తిని కొనసాగించారు.మలిదశ తెలంగాణ ఉద్యమానికి దొడ్డి కొమరయ్య నే స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమం ఉవ్వెత్తు న కొనసాగిందని.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మునుపు చాకలి ఐలమ్మ,దొడ్డి కొమరయ్య అనే మహనీయుల పేర్లు కొందరికే తెలిసేవనీ.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయుల వర్ధంతి,జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పోతంగల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ వర్ని శంకర్,మాజీ సర్పంచ్ గంట్ల విఠల్, డాక్టర్ విజయ్ కుమార్,పోతంగల్ మండల కురుమ సంఘ ప్రతినిధులు,పోతంగల్ గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు





**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బాసర త్రిబుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. నిత్యశ్రీ,నందిని,హర్షిత,అక్షయ, బిందు వర్ధిని, స్నేహిత,ప్రసన్నకుమార్ వీరు ఏడుగురు విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు.సిరికొండ మండలం మైలారం గ్రామానికి చెందిన సుగెం నందిని,సిరికొండ గ్రామానికి చెందిన నందిని బాసర త్రిబుల్ ఐటీలో సీటు సంపాదించుకున్నారు.సిరికొండ మోడల్ స్కూల్లో పదవ తరగతి మండల టాపర్ వచ్చిన వీరికి బాసర త్రిబుల్ ఐటీలో సీటు రావడం చాలా ఆనందంగా ఉందని సుగెం భాస్కర్ తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని వికారాబాద్ జిల్లా డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మోమిన్ పేట్ మండల మొరంగపల్లి జంక్షన్, అంబేద్కర్ కూడలిలో భద్రతపై పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి అని అన్నారు.బస్ డ్రైవర్ల,లారీ,వాహనదారుడు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ప్రధాన కూడలి లలో అప్పుడప్పుడు పోలీసులు బందోబస్తు నిర్వహించాలని సూచించారు.ప్రతీరోజు రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ సంవత్సరాంతం ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు.డ్రైవర్లు. వాహనదారులు సమయపాలన పాటించాలని,డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లను ఉప యోగించొద్దని,ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు.మీ మొరంగపల్లి జంక్షన్ లో వికారాబాద్ తాండూరు వెళ్లే దగ్గర ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని అక్కడక్కడ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. వర్షా కాలంలో వర్షం చలికాలంలో మంచు కారణంగా ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. పాల్గొన్నారు.ప్రతి వాహనదారుడు ప్రధాన కూడలిలో ముందుకు చూస్తూ ఇరువైపుల పరిశీలించిన అనంతరమే రోడ్డులను దాటాలని అన్నారు.ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇస్తే వారు పట్టుబడితే వారికి జైలు శిక్ష ఉంటుందని అన్నారు.మద్యం నడిపి వాహనాలు నడిపితే వారికి జైలు శిక్ష విధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ జి. వెంకట్,మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి,ఎస్ఐ అరవింద్,ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, నాయకుడు మానేయ్య.తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ గా నియమితులైన చంద్రశేఖర్ పాటిల్



**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టీ మండల పరిధిలోని సిద్ధంగిర్గ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ పాటిల్ సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు సంగారెడ్డి పబ్లిక్ ప్రాసెక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జ్ఞాను పాటిల్ న్యాయవాది,అర్జున్ మాజీ ఎంపీటీసీ,మనోజ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం సభకు తరలి వెళ్లిన నాయకులు



**రేగోడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మెదక్ జిల్లా రేగోడు మండలంలోని గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం సభకు తరలి హైదరాబాదులో లాల్ బహుదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సమ్మేళనం సభకు శుక్రవారం మండల పరిధిలోని రేగోడ్ కాంగ్రెస్ యువజన మండల నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబర్ పిసిసి కిషన్ పీరియ నాయక్,ఆధ్వర్యంలో తరలి సమ్మేళనం సభకు వెళ్లారు. సందర్భంగా దిగంబర్ పటేల్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,మహిళల ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ,రాజీవ్ యువ వికాస్,గృహలక్ష్మి తదితర పథకాలు అమలు చేస్తూ..అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టుతుందని తెలిపారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. వీరితో పాటు వీరితోపాటు మాజీ సర్పంచులు నారాయణ,విటల్,మాజీ ఎంపీటీసీలు సంగ్యా నాయక్,కార్యకర్తలు పెద్ద ఎత్తున మీటింగ్ తరలి వెళ్లారు తదితరులున్నారు.

## జాతీయ కబడ్డీ జట్టులో ఆడిన గుండెల మేఘన




**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన గుండెల శోభన్ కూతురైన గుండెల మేఘన ఇటీవల జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైంది.గత నెల 28 నుండి 3 వరకు జరిగిన జాతీయస్థాయి పోటీలలో పాల్గొని తన స్వగ్రామమైన హుస్సేన్ నగర్ రావడంతో, స్నేహిత ఎక్స్ ప్రెస్ న్యూస్ మేఘనతో జాతీయ జట్టుతో కబడ్డీ ఆడినప్పుడు ఏ విధంగా అనిపించిందని ప్రశ్నించగా మేఘన మాట్లాడుతూ..జాతీయ జట్టులో స్థానం సంపాదించడం నా అదృష్టం జాతీయ జట్టులో కబడ్డీ ఆట ఆడానంటే ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఏ పుల్ లో మూడు జట్లు కేరళ,రాజస్థాన్, తెలంగాణ, కేరళతో గెలిచి రాజస్థాన్ మరియు సాయి టీంతో ఓడిపోయామని తెలిపారు. రాజస్థాన్ తో గెలిస్తే బాగుండేది అని అన్నారు.సాయి టీం అన్ని రాష్ట్రాల నుండి తీసుకున్న వారిని సాయి టీంలో ఆడిస్తారని అన్నారు. రాజస్థాన్ తో 7 పాయింట్లతో ఓడిపోయామని అన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి పట్టుదలతో ఆడి మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని పట్టుదలతో ఉన్నానని అన్నారు. జట్టులో స్థానం సంపాదించడానికి సహకరించి ప్రోత్సహించిన గంగాధర్ లింగయ్య రాజ్ కుమార్ కాశి మేడం మౌనిక మేడం ప్రిన్సిపాల్ మేడంకు నా యొక్క ధన్యవాదాలు అని తెలిపారు.




## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మాదకద్రవ్యాల వాడడం వల్ల జరిగే అనర్థాలపై శుక్రవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్థానిక ఎస్ఐ శంకర్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంక రాజేశ్వర్ లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేటి సమాజంలో సైబర్ నేరాలకు చాలామంది గురవుతున్నారని, దీనిపట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్లను మంచి కోసమే వినియోగించాలని కోరారు. విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పై నియంత్రణ ఉండాలని, మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే అనర్థాలు తెలుసుకొని,వీటిని పారద్రోలేందుకు తన వంతు కృషి చేయాలని,మంచి మార్గంలో నడవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ హెచ్ఎం స్రవంతి,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు తరలి వెళ్లిన నాయకులు

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** హైదరాబాదులో లాల్ బహుదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు శుక్రవారం మండల పరిధిలోని బహి రన్ దెబ్బ కాంగ్రెస్ యువజన మండల నాయకులు ప్రభు,మాజీ సర్పంచ్ చెన్నప్ప ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.సందర్భంగా మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,మహిళల ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ,రాజీవ్ యువ వికాస్,గృహలక్ష్మి తదితర పథకాలు అమలు చేస్తూ , అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టుతుందని తెలిపారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో బహిరన్ దిబ్బ కాంగ్రెస్ నాయకులు బసవేశ్వర్, వీరన్న,ఆంజనేయులు, పాపయ్య, తదితరులున్నారు.






# గోదానం పుణ్యలోకాల ప్రాప్తి

- శ్రీ కృష్ణ గోశాల సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు12 వృషభలు ఉచిత పంపిణీ
- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందన
- టిడిపి సుపరిపాలన తొలి అడుగు ఇంటింట ఎంపీ బైరెడ్డి శబరి ప్రచారం

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గోదానం పుణ్యలోకల ప్రాప్తి కలుగుతుంది. అదేవిధంగా దేశానికి అన్నం పెట్టే రైతులకు ఉచితంగా వృషభలు దానం చేయడం వలనకూడా ఇంటిల్లిపాది కి పుణ్యం ప్రాప్తిస్తుం అన్నదాతకు అన్నం పెట్టినంత ప్రాప్తి కలుగుతుందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బిజినెముల గ్రామంలో శుక్రవారం శ్రీ కృష్ణ గోశాల సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు 12 ఎద్దులు ( కోడెలను) నిరుపేద రైతులకు ఎంపీ డాక్టర్.బైరెడ్డి శబరి చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు రైతులకు వెన్నుదన్నుగా ఉండాలన్నారు. శ్రీ కృష్ణ గోశాల సొసైటీ వారు విలువైన కోడెదూడలు దానం చేయడం మంచి నిర్ణయం అన్నారు.గోశాలలో ఆవులకు పూజలు చేసి రైతులతో సమావేశమైయ్యారు. అనంతరం ఎంపీ బైరెడ్డి శబరి టిడిపి నాయకులతో కలిసి బిజినవేముల గ్రామంలో టిడిపి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటి కి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు టిడిపి సూపర్ పాలన గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహన సహకార కార్యదర్శి డాక్టర్.కాకరవాడ చిన్న వెంకటస్వామి,నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ప్రేమొక తేనె చుక్క..?

కాదు కాదు..విషపు చుక్క..?

మనసులో ప్రేమ పుట్టిన వేళ..
రెండు పెదవుల మధ్య
ఒక తియ్యని..ముద్దౌతుంది.!
బిగికౌగిలిలో ప్రేమికులను
ఉక్కిరిబిక్కిరి చేస్తుంది..!

మసక చీకటిలో...
మల్లె తోటలో...
పచ్చని పార్కులో..?
వెచ్చని వెన్నెల్లో చల్లనిగాలిలో..
పూల పాన్పుపై పరవశంలో..!

..ప్రేమ ఒక సరసమైతే..?
సుఖాల తీరం చేరుస్తుంది..!
ఒక శృంగారమైతే..?
స్వర్గాన్ని రుచి చూపిస్తుంది..!
ఒక మత్తైతే...నిన్ను చిత్తు
చేస్తుంది..!
ఒక మైకమైతే నిన్ను
మరోలోకంలో విహరింప
జేస్తుంది..!

కానీ..ఆ ప్రేమే...
ఆరని ఒక ఆరాటమైతే..
కాటేసే ఒక కాలనాగైతే..
చూపులకు మత్తు పూస్తుంది..!

పచ్చనిజీవితాల్లో చిచ్చు
రేపుతుంది..!
పరువును పాతాళంలో
తోసేస్తుంది..!

ఒక వ్యభిచారమైతే..?
సభ్యసమాజానికి మచ్చతెస్తుంది..!
ఒక మోసకారి జ్ఞాపకంగా
చరిత్రలో చెరగని
ముద్రవేస్తుంది..!

అందుకే..కళ్లల్లో మెరిపించి..
పెదవుల్లో పుట్టే ముద్దు
మురిపాల ప్రేమ..
కౌగిలిలో నలిగే ప్రేమ కామంతో
రగిలే ప్రేమ

నిజమైనదైతే...అది తేనె చుక్కే!
కానీ..కపటమైనదైతే..?
అది...ప్రేమపాలకుండలో
జారిన...ఒక విషపు చుక్కే..!

అందుకే ఓ భగ్న ప్రేమికుల్లారా..!
స్వేచ్ఛగా ప్రేమ పక్షులై
విహరించండి..!
కానీ ప్రేమపక్షి రెక్కల్ని
విరిచేయకండి..!
జాగ్రత్త..!...తస్మాత్ జాగ్రత్త..!



రచన
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్...



## గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో పారిశుధ్య పనులు, త్రాగునీటి సమస్య, వీధిలైట్లు,శానిటేషన్, పిచ్చి మొక్కల తొలగింపు,వంటి పనులపై దృష్టి సారించాలన్నారు.గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు, రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గ్రామాలలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్,ఎంపీడీవో విజయలక్ష్మి, ఆయా గ్రామాల కార్యదర్శిలు,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ జట్టులో ఆడిన గుండెల మేఘనకు ఘన సన్మానం

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన గుండెల శోభన్ కూతురైన గుండెల మేఘన ఇటీవల జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైంది. గత నెల 28 నుండి 3 వరకు జరిగిన జాతీయస్థాయి పోటీలలో పాల్గొని తన స్వగ్రామమైన హుస్సేన్ నగర్ రావడంతో, శుక్రవారం సిరికొండ మండల ఓబిసి ప్రధాన కార్యదర్శి గ్యామ శోభన్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాము, మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ అసిఫ్, సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, మేఘనను ఘనంగా సన్మానించారు.భవిష్యత్తులో ఆడే గేమ్స్ లో ఎల్లవేళలా సహాయం చేయడానికి ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహాయంతో కృషి చేస్తామని అన్నారు.



## ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు అధిక లాభాలు



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఆయిల్ ఫామ్ పంట సాగు తో రైతులకు అధిక లాభాలు వస్తాయని లీవ్ ఫామ్ కంపెనీ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ వైయస్ రంగనాయకులు సూచించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో రైతులతో అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..ఒకసారి పంట వేయడం వల్ల దీర్ఘకాలికంగా లాభాలు వచ్చే ఆస్కారం ఉందని, కోతులు పందుల బెడద ఈ పంటకు ఉండదని పేర్కొన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు సాగు చేసుకుని తర్వాత మూడు సంవత్సరాలు నుండి 30 సంవత్సరాల వరకు ప్రతి 20 రోజులకు ఈ పంటతో ఆదాయం వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీవ్ ఫామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్,ఏఈఓ నవీన్ కుమార్ తదితరులున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ఆత్మీయ సమ్మేళన సభ



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం నుండి ఎల్బీ స్టేడియంలో జరిగే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ భారత రాజ్యాంగ పరిరక్షణ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# గ్రామ ప్రజల సౌకర్యార్థంకై శవపేటిక ఫ్రీజర్ బాక్స్ వితరణ చేసిన బర్ల మధు

- లయన్స్ క్లబ్ భవాని డిస్ట్రిక్ట్ 320డి తరపున దాతగా నిలిచిన బర్ల మధు

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** లయన్స్ క్లబ్ భవాని డిస్ట్రిక్ట్ 320డి తరపున బర్ల మధు కోటగిరి గ్రామ ప్రజల సౌకర్యా ర్థంకై శవపేటిక ఫ్రీజర్ బాక్స్ ను శుక్రవారం వితరణ చేశారు.ఈ సందర్భంగా భవాని లయన్స్ క్లబ్ ప్రతినిధి మాట్లాడుతూ..శవ పేటిక ఫ్రీజర్ బాక్స్ దాతగా నిలిచిన బర్ల మధుకు లయన్స్ క్లబ్ భవాని డిస్ట్రిక్ట్ 320డి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామాల నుంచి దూర ప్రాంతాల లో అనగా సిటీ,విదేశాలలో ఉన్నటువంటి వ్యక్తుల బంధు మిత్రులు గ్రామంలో మరణిస్తే వారి చివరి చూపుకై ఈ శవ పేటిక ఫ్రీజర్ బాక్స్ వారికి ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఈ శవపేటిక ఫ్రీజర్ బాక్స్ ను గ్రామ ప్రజలందరు జాగ్రత్తగా వాడుకోవాలన్నారు.గ్రామంలో ఎవరైనా చనిపోతే వారి యొక్క అవయవాలను (కళ్ళు) ఇతరులకు దానం చేయండి.తద్వారా మరణించిన వారు ఇతరుల ద్వారా ఈ ప్రపంచాన్ని చూడగలుగుతారని అన్నారు.గ్రామంలో ఎవరై నా మరణించిన ఆరు గంటల లోపు లైన్స్ క్లబ్ భవాని వారికి కళ్ళను దానం చేసి మరొకరికి కంటి చూపు దాతగా నిలవా లని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ అవయవ దానం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ భవాని డిస్ట్రిక్ట్ 320డి ప్రతినిధులు,బర్ల మధు యువసేన సభ్యులు పాల్గొన్నారు.




## సిఐటి యు మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీస్

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు మున్సిపల్ కార్మికుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ బేబీకి సిఐటియు నాయకులు మున్సిపల్ కార్మికులు సమ్మె నోట్స్ ను శుక్రవారం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పకీర్ సాహెబ్ మాట్లాడుతూ..కేంద్ర జాతీయ కార్మిక సంఘాల పిలుపుతో జులై 9న సార్వత్క సమ్మెలో వెళుతున్నట్లు వారు తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4 కోడ్ లు చేసి కార్మిక హక్కులను అణిచివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.కావున జులై 9 వ తారీఖున జరగబోయే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పరమేష్, రామకృష్ణ,నాగన్న,భాసీదు, విజయ్,ప్రతాప్ తదితర కార్మికు పాల్గొన్నారు.




## తాటిపాడులో ఎమ్మెల్యే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం తాటిపాడు గ్రామం సచివాలయంలో ఏర్పాటు చేసిన ( ప్రజాపిర్యాదుల స్వీకరణ) కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించి ప్రజల వినతుల పట్ల వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సహాయం



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు పట్టణంలోని పగిడాల రోడ్డులోని బైరెడ్డి నగర్ లో నివాసం ఉన్న కృష్ణయ్య ఆచారి అనారోగ్యంతో గురువారం మరణించిన విషయాన్ని తెలుసుకున్న వైస్సార్సీపీ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు మన్సూరు యూత్ వింగ్ ప్రెసిడెంట్ లడ్డు కౌన్సిలర్ అల్లూరు కృష్ణ చేతుల మీదుగా పదివేలు ఆర్థిక సహయం కృష్ణయ్య ఆచారి కుటుంబానికి అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఓల్డ్.బి.ఎస్.ఆర్.మా భాష గాంధీనగర్ భాష,గాంధీనగర్ జావిద్,అబ్దుల్లా,నూర్,జావిద్ కలాం తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు.ముఖ్యంగా పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను బహిరంగ సభకు తరలించడానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముందస్తుగా పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బహిరంగ సభకు తరలించారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం లాల్ బహుదూర్ స్టేడియంలో గ్రామస్థాయి అధ్యక్షులతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు.ఈ సభలో గ్రామస్థాయి అధ్యక్షులకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షులు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సులలో హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియానికి బయలుదేరి వెళ్లి బహిరంగ సభలో పాల్గొని ఏఐసీసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే చెప్పిన అంశాలను క్షుణ్ణంగా విన్నారు.మరోవైపు బహిరంగ సభకు బయలుదేరి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎక్కడ ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చూసుకొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు,పార్టీ శ్రేణులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.